# హిట్లరు తత్వాన్ని అహింసతో ఢీకొనే విధానం-

—x—

## మహాత్మా గాంధిగారి సూచనలు

"హిట్లరు తత్వాన్ని ఢీకొనేదెట్లా?" అనే శీర్షికతో జూను 22 వ తేదీ 'హరిజన' పత్రికలో మహాత్ముడిట్లా వ్రాస్తున్నారు.

"చివరకి హిట్లరు ఏం చేసినాసరే, ప్రస్తుతం మాత్రం హిట్లరుతత్వంయొక్క అర్థమేమిటో మనకు తెలుస్తూనే వున్నది. నిర్దాక్షిణ్యమైన హింసావిధానము ఒక శైన్యంగా తయారై హిట్లరు తత్వం ఏర్పడింది."



### దక్షిణాఫ్రికా అనుభవం.

తర్వాత దక్షిణాఫ్రికాలోని స్వానుభవాన్ని వర్ణించినాడు. ఆదినాల్లో 'స్టార్' పత్రికలో ప్రభుత్వశక్తిని, సత్యాగ్రహశక్తిని, ఎదిరించరాని శక్తియని, కదిలింపరాని శక్తియని బొమ్మలువేసి ఒక చిత్రము ప్రకటింపబడినది. ఆ రెండు శక్తులయొక్క సంఘర్షణ ఫలితము లోకవిదితమే.

"ఆ దేవిధంగా యిప్పుడు జరుగనవచ్చు. హిట్లరు తత్వాన్ని ప్రతిహిట్లరు తత్వంవల్ల జయింప వీలులేదు. దానివల్ల తొమ్మిదిరెట్లు అధికమైన హిట్లరు తత్వం చెలరేగుతుంది. హింస లేక హిట్లరుతత్వం యొక్క నిరుపయోగం మనకండ్లయెదుట కనబడుతూనే వున్నది."

తర్వాత ఇతరదేశ స్వాతంత్ర్యములను హిట్లరు తత్వం హరించిన సంగతి వివరించి, ఫ్రాన్సు యొక్క శౌర్యసాహసములను పొగడి, హారిసమాధానపుశైలి తప్పని పరిస్థితియందుకు సమర్థనీయమే నని వ్రాసినాడు.

### ఆఖరుకు హిట్లరుగతి

పిదప హిట్లరు విజయముపొంది, ఏమి చేయబోతాడు. అని ప్రశ్నించినాడు. ఇదివరకు ఆరె గాంజేరు అంతసామ్రాజ్యాన్ని జయించి చివరకు వట్టిచేతులతో పోయినట్లుగానే యిదికూడ అవుతుంది. జయించిన దేశాలన్నిటినీ తన అధికారం క్రింద హిట్లరు వుంచుకోలేడు. భవిష్యత్తు జర్మనీ సంతతివారు హిట్లరు శౌర్యాన్ని, సంఘటనాశక్తిని పొగడి అతనికి హీరపూజ చేయుదురేమో! అయినా శమనీయుల జీవితములను కొంచెం విమర్శక దృష్టితో జర్మనీవారు పరీక్షింతురుగాక! హిట్లరువల్ల కలిగిన ఇంత రక్తపాతంవల్ల ప్రపంచం నైతికంగా ఒక అంగుళంకూడముందుకుపోలేదుగదా!

శైలిగంగా తనప్రశ్నకు తానే సమాధానం చెప్పి, యూరపు ఖండానికి అహింసాతత్వాన్ని వుపదేశించినాడు.

### అహింసే, సాధనమైతే

"చెక్కులు, పోలీసువారు, నావికాయన్ల, ధ్వంసించివారు, ఆంగ్లేయులు హిట్లరుకు ఈవిధంగా చెప్పివుంటేః- ప్రపంచ వినాశనం కొఱకు సైన్యమునీవు వుపయోగించక్కరలేదు. నీ హింసను అహింసతో మేము ఎదుర్కొంటాము. అందువల్ల టాంకులు, యుద్ధనావలు, లేకుండానే మమ్ములను జయించ గల్గుదువు—అప్పుడు యూరపు ఖండపుస్థితి ఎట్లా వుండేదో ఆలోచించుకోండి.

"తీవ్రపోరాట ఫలితంగా యిప్పుడు సంపాదించిన రాజ్యాలు పోరాటం లేకుండా హిట్లరు సంపాదించుకునేవాడు. అంతేగదా భేదం అని మీరంటారు. నిజమే. కాని అప్పటి యూరపు చరిత్ర మరొకవిధంగా వ్రాయవలసి యుండేది... అహింసాత్మక శత్రునిరోధంలో శత్రువు యెడల ఏవిధమైన ఈర్ష్యా భావములేక, ఒకరిని చంపకుండా చావుకు సిద్ధంగావడానికి స్వేచ్ఛగా తయారైనవారు మాత్రమే చనిపోతారు. అందువల్ల నైతికంగా యూరపుఎంతో ఉన్నతమైన స్థానంలో వుండేది. చివరకు నైతికశక్తియే వుపకరించేది. సింగతాదంతా పనికి మాలినది.

### దృఢవిశ్వాసం.

"యూరపులోని ప్రభుత్వాలను గురించి వ్రాసిన ఈ వ్యాసంలోని వాక్యాలుమనదేశానికి అనుగుణ్యంగా సరిపోతవి. నా వాదన సరిగా అర్థమైతే, దేశరక్షణకు ఆయుధసన్నాహం అవసరంలేదు. మీ పురుషులయొక్క అహింసాశక్తివల్లనే మనస్వాతంత్ర సంగ్రామం జరుగవలె. అహింసయందు మనయొక్క నిశ్చల విశ్వాసమును ప్రకటించవలెను."

—

### గాంధీజీ జమీందారయ్యాడు తెలుసా?

రాజేంద్రప్రసాద్ గారి అధ్యక్షతన జరిగిన సభలో బీహారు రాష్ట్రంలోని రామనగర్ జమీందారు రు 30 వేల క్రయంకేసి 'భితిరహా' అనే గ్రామాన్ని గాంధిగారికి దానంచేసినట్లు ప్రకటించారట. ఇక మా గాంధిబాబు చినవని జమీందారంత హోదాకొచ్చాడన్నమాట!

—


★ ★ ఆంధ్రదేశమంతటా ఇదివరకే అఖండ విజయవంతముగా నెలల కొలది నడిచినది ★ ★

జయా ఫిలిమ్సు వారి
అద్భుత పౌరాణిక చిత్రం

# భోజ కాళిదాస

★

గంధర్వాటాకీసు కావలి 23—6—40
నెల్లూరులో 26-6-40

★

—తారాగణం—

అద్దంకి శ్రీరామమూర్తి — కాటడు & కాళిదాస
నెల్లూరు నాగరాజారావు — — — — —మంత్రి
పారెపల్లి సుబ్బారావు — — — — — —భోజ
యం. సి. రాఘవన్ — — — — -విజయవర్మ
కొత్తూరి సత్యనారాయణ — — — — కళానిధి
కంపల్లి సుబ్బారావు— — — — — —సుశర్మ
టి. వి. కె. నాయుడు — — — —విష్ణుశర్మ
శ్రీమతి కన్నాంబ — — — — — విద్యావతి
మిస్. కృష్ణవేణి — — — — — — చతురిక
మిస్. రాధాదేవి — — — — — విలాసవతి

★



★

డైరెక్టరు:
హెచ్. వి. బాబు

★

కవి:
వారణాసి సీతారామశాస్త్రులు

★

ఫొటోగ్రఫి:
డి. యస్. కొట్నీస్

★

యిక్కింగులకు :
జయా ఫిలిమ్సు,
మీర్జాపూరు హౌస్, మైలాపూరు, మద్రాసు.

# అరెస్టులు - ఆంక్షలు

కలకత్తాలో ఉత్తరప్రాంతంలో ఇండ్లను సోదాచేసి జూన్ 22వ తారీకున నల్గురు బెంగాలీ యువకులను పోలీసువారు అరెస్టుచేసినారు. కమ్యూనిస్టుపుస్తకములు కొన్ని దొరికినవట.

★

అస్సాంరైల్వే కార్మికసంఘ కార్యదర్శియగు అబనీ చరమఘోషుగారిని అస్సాం వదలివెళ్లమని, తిరిగిరాష్ట్రంలోకి రాకూడదని శాసించడమైనది.

★

కార్మికసంఘ సేవకుడగు చేతుమల్లుగారని అరెస్టు చేసినారు.

★

చెన్నపట్నంలో శ్రీ యం. ఆర్. వెంకట్రామనుగారిని అరెస్టుచేసి, వెల్లూరుజైలుకు పోలీసువారు తీసుకపోయినారు.

★

ఒకప్రముఖ కార్మిక నాయకుడగు హరీనబెనర్జీ గారిని కలకత్తాలో అరెస్టుచేసినారు.

★

ఇంటర్న్మెంటులోనున్న కామ్రేడు దుర్గా క్రిష్ణమూర్తిని సత్తెనపల్లితాలూకా బాదేవార్రు గ్రామంలో జూన్ 24వ తేదీ ఉదయం 8 గంటలకు అరెస్టుచేసి సత్తెనపల్లి సబుజైలుకు తీసుకవెల్లినారు.

★

శనివారంనాడు గయలో బీహారు సోషలిస్టు ఏ. అజీజు గారిని అరెస్టుచేసినారు.

★

ముజఫరపూరులో జిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యులనిద్దరిని అరెస్టుచేసినారు. బీహారుసోషలిస్టు పార్టీవారి కరపత్రాలను పట్టుకున్నారు.

★

అనునాబాదు పార్కులో గుంపునుచేర్చి, యుద్ధవ్యతిరేక ప్రచారము చేసినందుకని, హజరంబగంజి పోలీసువారు జూన్ 25వ తారీకున ముగ్గురినిలక్నోలో అరెస్టుచేసినారు.

★

బజ బజ ప్రాంతములోని జనుపమిల్లి కార్మికసంఘ అధ్యక్షుడు, అఖిలభారత కాంగ్రెసు కమిటీ సభ్యుడు అయిన శ్రీ దేవేంద్రనాధ శుకులగారిని యింటిని సోదాచేసి, శుకులుగారిని అరెస్టు చేసినారు.

★

ఊట్కామంఢై కాంగ్రెసు కమిటీ కార్యదర్శిని మరివలుగురిని కరెన్సీనోట్లను వ్యతిరేక ప్రచారం చేసినారని, అరెస్టు చేసినారు.

★

శనివారంనాడు పట్టాంబియను గ్రామంలో శ్రీకృష్ణపురంలో యిచ్చిన వుపన్యాసంలోని అభ్యంతరకర సంగతులున్నవని, కేరలరాష్ట్రకాంగ్రెసు కమిటీసభ్యుడు, వల్లువనాడు తాలూకా కాంగ్రేసు కమిటీ కార్యదర్శియగు ఇ. గోపాలన్ గారిని అరెస్టుచేసిరి.

---

## ఆరిమ్సు ఆక్టుక్రింద జరీమానా

---

సిరిపురం, గుంగరాడ రెవెన్యూ రెక్సుఏజంటు శ్రీ రావు సీతారామస్వామి గారికి తే 16-6-40 దీని పార్వతీపురం సబుకలెక్టరుగారు ఆరిమ్సు ఆక్టుక్రింద రు 30 లు జరిమానా విధించారు.

—ఒక విలేఖరి.

# ఫ్రెంచి ఇండో చైనా చరిత్ర

సింగపూరు నావికానివేశానికి మంచికొత్తనిల ఇండో చైనా చేస్తున్నది.

ఇండో చైనా ఫ్రెంచివారి అధీనంనుండి జారిపోతే జపానువారు సింగపూరును ముట్టడించవలసిన అవసరల లేకుండా సియాముకు మలేద్వీపములకు మధ్యనున్న, క్రాథూసంధిగుండా కాలువ త్రవ్వుకొని తిన్నగా రంగూనుకు, కలకత్తాకు వచ్చి చేరవచ్చును.

మేజినో వ్యూహము నిరుపయోగమై పోయినట్లు, సింగపూరు నావికా నివేశనముయొక్క ప్రాముఖ్యము తొలగిపోవును.

ఇండో చైనా లొంగిపోతే సయాము మాట్లాడక పూరుకుంటే మలేదీవులకు జపానువారిదాడి నుండి రక్షణలేదు.

మలేదీవులకు పశ్చిమంగావున్న డచ్చి ఈస్టిండీసుదీవులు సుమత్రా, బోర్నియో, సిలబసునిస్సహాయులు, తల్లిదేశమే పరాయివారి చేతిక్కి జారిపోతున్నది. పిల్ల దేశములు రక్షించేకపోయెడల జపానువారు జర్మనీద్వారా, తల్లిదేశముపై మరింత వత్తిడి జేయవచ్చు.

### పంటలు, పైర్లు.

ఇండో చైనాలో ముఖ్యమైనపంటలు, బియ్యము, చక్కెర, పత్తి, వాసనద్రవ్యములు. ఇతర దేశములకు ఇక్కడనుండి ఎగుమతి అవుతుంది. అందునావేస్తే బర్మాకు తర్వాత ఈదేశమే బియ్యాన్ని ఎగుమతి చేసేది.

సైగాను, హైఫాంగు ఇవిరెండు పెద్దవ్యాపార కేంద్రాలు. ఇవిచైనా సరిహద్దులవద్దవున్నవి.

### పూర్వచరిత్ర.

19 వ శతాబ్దంలో ఫ్రెంచివారికి ఆధిపత్యం స్వాధీనమయినది. ఫ్రెంచి సామ్రాజ్యవాదులు [illegible] కొన్ని తగాదాలు పెట్టి అక్కడి రాజులను వారి వశం చేసుకున్నారు. తర్వాత, తర్వాత పరిస్థితులు కుదుట పడినవి.

ఫ్రెంచి కాలనీలమంత్రి అధికారానికి లోబడి గవర్నరు జనరలు ఈవలన ప్రాంతాన్ని పరిపాలిస్తాడు.

సైగాను ప్రధాన నగరము ఇండులో అన్నాం కంబోడియాయను ప్రాంతములుకూడ ఫ్రెంచివారి అధీన రాజ్యాలుగా వున్నవి. కంబోడియాపత్తి ప్రసిద్ధమైనది.

సైగానువద్ద కెమారాను దీవులవద్ద ఫ్రెంచివారు నావికా నివేశనములను నిర్మింపుతున్నారు.

---

# నాణెములను కూడబెట్టరాదు

---

## 5 ఏండ్ల శిక్ష, జరిమానా.

---

ఇండియా కరెన్సీపద్ధతిలో చలామణిలోను రిజర్వులోను రూపాయల సప్లయివిరివిగా వుంటున్నది. కాని ఎవరిమటుకువారు యుద్ధపరిస్థితులందు తమ అవసరాలను మించి అధికంగా ఈనాణెములను కూడ పెట్టడం ప్రారంభిస్తే, దానివల్ల సంఘమునకు నష్టంగలుగుతుంది. అంతేగాక, నమ్మకము తగ్గిపోయి, ప్రజలయందు భయోత్పాతం కలుగుతుంది.

కనక ఇండియా రక్షణచట్టపు రూలుప్రకారం నాణెములను తమ స్వంత అవసరం లేక వ్యాపార అవశ్యకతకుమించికూడ పెట్టినవారికి 5 ఏండ్ల కారాగారశిక్ష, జరిమానా, విధింపబడగలదని సిమ్లా నుండి భారత ప్రభుత్వమువారిచే ప్రకటింపబడినది.

అవసరి, అనవసరములనుగుర్తించి. నిర్ణయింప అధికారం గలవారు రిజర్వు బ్యాంకువారు, లేదా వారిచే నియమింపబడిన అధికార్లు అని కూడా ఆప్రకటనలో వివరింపబడినది.

# భారతీయుల కోర్కె

---

## బ్రిటిషువారి వైఖరి

---

"బ్రిటిషు ప్రజలు ఆలోచనా పరులుగారు. మంచి సమయంలో చెడుపనిచేస్తారు. చెడుసమయంలో మంచిపనిచేస్తారు. త్వరలో వారు తమ తప్పును సరిదిద్దుకుంటారని ఆశిస్తున్నాను.

"నిర్బంధించి, పాలించే ప్రభుత్వపద్ధతి దేశానికి చాలా అనర్థదాయకమైనది. తనరాజ్యాంగ నిర్ణయం తానే చేసుకునేహక్కు, దేశాన్ని తానే సంరక్షించుకునే హక్కు, భారత దేశానికి బ్రిటను వదలివేస్తే తప్పక, సమాధానం కుదురుదు" అని బీహారు మాజీ కాంగ్రెసు ప్రధాని జూన్ 20వ తారీకున గెరిధీలోజరిగిన బహిరంగ సభలో ఉపన్యసించినాడు.

---

# పాకిస్తాను పనికిరాదు

---

## లాహోరు రాజకీయసభ.

---

మౌల్వీ ఇస్మాయిలు ఖాన్ గారు లాహోరులో జరిగిన సంయుక్త రాష్ట్రీ లాహోరు రాజకీయసభలో వుపన్యసిస్తూ, ముస్లిం సమితియొక్క విధానాన్ని విమర్శిస్తూ ఈవిధంగా చెప్పినారు.

"ఇస్లాముకను, ఇండియాను, రెంటికీ హానికరమైన పాకిస్తాను విధానంఅమల్లోకివస్తే గందరగోళం... వాటు తీవ్రంగా వుండబోతున్నది. అవి నష్టాలు"

మౌల్వీ అతావుల్లాషా బుఖారీగారు మాట్లాడుతూ, లాహోరుపార్టీవారి పాలసీని తాము కూడ చేసు అవలంబించుటకు సంతోషిస్తున్నాము అని విషయమని చెప్పిరి.

---

## నెల్లూరుజిల్లాలో ఇటర్న్మెంటులో నుండి అరెస్టు గావింపబడిరి



రావి ఆదిశేషయ్య,
రాష్ట్రీ కాంగ్రెసు కమిటి సభ్యుడు,
ఆంధ్రరాష్ట్రీ అస్పృశ్యవర్గ సంఘ అధ్యక్షులు.



అల్లూరు రంగయ్య.
జిల్లా కాంగ్రెసు కమిటి సభ్యుడు
కోవూరు తా॥ రైతుసంఘ కార్యదర్శి.



బస్వారెడ్డి శంకరయ్య,
రాష్ట్రీ కాంగ్రెసు కమిటీ సభ్యుడు,
నెల్లూరుజిల్లా కాం॥ సోషలిస్టుపార్టీ కార్యదర్శి.

## యుద్ధ సన్నాహము

### జాతీయ మితవాద మహాసభవారి సూచనలు.

మితవాదసభ కార్యసంఘ సమావేశం జూను 23 వ తేదీన బొంబాయి నగరంలో సమావేశమై కొన్ని సూచనలను చేసినారు.

ఒకటి: దేశరక్షణకు ప్రభుత్వము ప్రారంభించిన విధానము మంచిదేగాని అంతమాత్రంచాలదు.

ఇండియాకు డిఫెన్సుమంత్రి వుంటేనేగాని, ఇండియాలో యుద్ధసన్నాహం కావలసినంత జోరుగా సాగదు.

రెండు: సిలోను ప్రభుత్వములకు బ్రిటిషు ప్రభుత్వమునకు, ముఖ్యంగా దక్షిణాఫ్రికా ప్రభుత్వమునకు, భారతీయుల యెడల విముఖత్వమైనటువంటి దృక్పథములను వదలివేయవలెనని హెచ్చరిక చేసినారు.

---

## యుద్ధమునకు ఇండియా సహాయం

### ష్రాఫుగారి సూచనలు.

టాటా కంపెనీకి ఆర్థిక సలహాదారుడు, ఆర్థిక శాస్త్రజ్ఞుడు ఎ. డి. ష్రాఫుగారు ఇండియా తరఫున యుద్ధానికిచేసే సన్నాహంలో ప్రజలు పాల్గొనే విధానాన్ని సూచించినాడు.

వందరూపాయలకు పైబడి, అయిదువందల రూపాయలకులోపు జీతంగలవారు వారిఆదాయంలో నూటికి 2½ రూపాయలవంతున యుద్ధనిధికి చందా నివ్వవలెను.

అయిదు వందలకుమించి, వెయ్యిరూపాయలకు లోపు జీతగాండ్రు ఆదాయములో నూటికి 5 వంతు చెల్లించవలెను.

వెయ్యికిమించి, రెండువేలకులోపు జీతం గలవారు నూటికి ఏడున్నరవంతు ఇవ్వవలెను.

రెండువేలకు పైబడి జీతం గలవారందరూ నూటికి 10 వంతులు చెల్లించవలెను.

రాబోవు 12 మాసముల వరకూగాని, లేక యుద్ధము ముగింపు వరకుగాని, ఈవిధంగా యుద్ధనిధికి సహాయం జేయవలెను.

స్వాతంత్ర్య రక్షణకై ఇన్సూరెన్సు పాలసీగా దీనిని భావించవలెను.

---

## నెల్లూరుజిల్లా యుద్ధకమిటీ

### వి. వి. రాఘవరెడ్డిగారి రాజీనామా

నెల్లూరుజిల్లా యుద్ధకమిటీ సభ్యుడుగ, ఆర్థిక సబ్ కమిటీ సభ్యుడుగ నుండుటకు తన అంగీకారాన్ని ముందుగా పొందకనే తన్ను రెండుకమిటీలలో సభ్యుడుగా చేర్చుకొనినందున్ని, తాను యాకమిటీలలో సభ్యుడుగా నుండుటకు నిరాకరించినట్లు, కలెక్టరుగారికి వ్రాసినారనిన్ని, శ్రీ పొన్నలూరు వీరరాఘవరెడ్డిగారు తెలుపుచున్నారు.

---

## నెల్లూరుజిల్లా యుద్ధకమిటి

గెజిటెడు వుద్యోగులు నెలకొక రోజు జీతమును యుద్ధనిధికి సమర్పించవలెనని. జూన్ 19 తేదీన టవునుహాలునందు సమావేశమైన యుద్ధకమిటీసభలో ఏకగ్రీవంగా ఆమోదించబడిన తీర్మానప్రకారం, జూన్ 24 వ తేదీవరకు రెండు వేలరూపాయలకు పైగా వుద్యోగుల విరాళములు వసూలు గాబడినవని జిల్లామేజిస్ట్రేటు గారైన శ్రీ ఇ. యమ్. గాను గారు తెలుపుచున్నారు.

---

## బ్రిటను మీదికి యుద్ధం వచ్చింది.

### ప్రపంచచరిత్రలో మహాగొప్ప ప్రమాదము

లండనులోని అమెరికా రాయబారి కెన్నెడీ గారు దఖముకు విరివిగా అమెరికా ప్రజలు ధనసహాయము జేయవలసిన కర్తవ్యమును గురించి రేడియోలో ఉపన్యసిస్తూ, ఇదివరకు పోలండు, నార్వే, హాలండు, బెల్జియం, ఫ్రాన్సు దేశములు అనుభవించిన దుఃఖము వారికి గలిగిన ఘోరవిపత్తు ఈచిన్న ద్వీపమునకుకూడ గలుగనేవుంది గనక, బ్రిటను నెత్తిమీదికవచ్చి కూర్చున్న, మానవచరిత్రలోని మహాగొప్ప ప్రమాదమునుండి రక్షించ వలసిన సమయం వచ్చినదని చెప్పినాడు.

---

## వైస్రాయిగారి కుమారుడు అదృశ్యమైనాడా?

వైస్రాయి గారి కుమారుడు లార్డుహాపుటవును గారు యుద్ధరంగములోకి వెళ్లియుండిరి వారు కనిపించుటలేదని వైస్రాయిగారికి వర్తమానం వచ్చినది.

జర్మనీవారు లార్డు హాపు టవునుగారిని యుద్ధఖైదీగాపట్టుకొని వున్నారా? అని ఒక అనుమానం వున్నది. అందును గురించి ఇంకను అధికార రీత్యాప్రకటన వెలువడలేదు.

---

## అమేరీగారికి 'గార్డియను' హితవు.

"ఇండియాలో మనఅవకాశం" అనే శీర్షికతో మాంచెస్టరు గార్డియనుపత్రిక జూన్ 21 వ తేదీన వ్రాసిన సంపాదకీయం ఈ విధంగా అమెరీగారికి సలహానిచ్చినది.

"యుద్ధసన్నాహానికి సహాయం జేయుటకై ఇండియాలోని ప్రజలు చాలమంది నాయకులు ఆతురత పడుతున్నారని తెలిసిన విషయమే. డొమినియన్లందు మనదేశంలోను వుండే స్థితిలో రాజకీయ సమానత్వాన్ని ఇండియా ప్రజలు, నాయకులు కోరుతున్నారు. దేశం తరఫున మాట్లాడేహక్కు తమకున్నదని విశ్వసించేవారు, దాని భాగ్యచక్రమును నడిపించగలవారు, వారిచేతికి అధికారమిచ్చి, విశ్వసిస్తే, వారి యావచ్ఛక్తి నుపయోగించి సహాయం జేయగలరు. కనక పిరికివారు అభివృద్ధి నిరోధులగువారి మాటను త్రోసిపుచ్చి, మనకిప్పుడున్న క్లిష్టసమయమందు, గొప్ప రాజనీతి చతురతను జూపి, అమెరిగారు ఇండియాయందు విశ్వాసము జూపి ప్రవర్తించుదురు గాక!"

---

# దేవీ ప్రసాదములు

నాకు వివాహమై 10 సంవత్సరములవరకు సంతానము లేదను నిందను భరించలేక "అపుత్రస్యగతిర్నాస్తి" అని చింతపడి యుండి పట్టుకనుట "శ్రీ మహాలక్ష్మికేటి" వుపవాసియై 40 దినములు అన్నఆహారములు లేక యేకచింతతో పూజచేయు చుండ, ఆదేవియొక్క అనుగ్రహమువలన, ఒక మహనీయుడు నన్ను లోధ్రను సేవింపుమని ఉపదేశించెను. ఒక బుడ్డికే యామాత నాకు పుత్రసంతానమును కలుగజేసినది. మీయొక్క గర్భరక్షకయొక్క ప్రభావమువలన, నవమాసములు గడిపి ఒక చక్కని మగశిశువునుగాంచి, సంతోషసాగరమున మునిగి యున్నదానను.

మీచే తయారుచేయబడు శ్రీంపరప్రసాదములైన "లోధ్ర" "గర్భరక్షక" ప్రభావములను పొగడుటకు అతిశేషుకకైనను తరముకాదని కొక్క వక్కాణించుటకు సందియము లేదు.

ఇట్లు,
టి. అమ్మజీ,
విన్నపిస్తున్నా.

కొత్తపేట,
కాళహస్తి.

కేసరి కుటీరం, మద్రాసు.




## పుస్తకాలు స్టేషనరీ

మేము నూతనముగా నెల్లూరు చిన్నబజారులో కృష్ణా & కో., అను పేరుతో పుస్తకముల షాపును స్థాపించియున్నాము. సంస్కృతి, ఆంధ్ర, ఆంగ్ల, హిందీ, తమిళ పుస్తకములు, స్కూలు పుస్తకములు, స్టేషనరీ సామానులు యెవరికి యే పుస్తకములు కావలసినను, సరసమైన వెలలకు దొరుకును. గాన తామెల్లరు మా వ్యాపారమునకు తగు ప్రోత్సాహసహాయ్యములకు ప్రార్థించుచున్నాము.

బజారు
నెల్లూరు

కృష్ణా & కో.,
బుక్ సెల్లర్సు & జనరల్ మర్చెంట్సు.

## సిరిపురంఎస్టేటు గ్రామాల్లో పోలీసుల జబర్దస్తీ

### మందసా నుదహరించు రైతులను భయపెట్టుట.

ఈనెల 7, 8 తేదీలలో సిరిపురం ఎస్టేటు గ్రామమునకు వాశ్లైరుకు 5 గురు పోలీసులు తుపాకులతో వచ్చిరి. ప్రజలను భీభత్సపరచి కొన్ని యిండ్లలో జబర్దస్తీగా ప్రవేశించిరి. జప్తులు చేయుదుమనికూడా చెప్పిరి. సిరిపురం ఎస్టేటు వారికిని రైతులకును జరిగిన ఒడంబడికలు, వాగ్దానములు గూర్చి రైతులు, వచ్చినవారలకు తెలియపరచిరి. "రెండవ మందసా కాగలదనియు, అంతవరకు సాధ్యులు కారనియు" పోలీసులు రైతులను బెదరించిరి. పోలీసులు యెట్టి దారుణములు జరిగింతురో యను భయము మాత్రము రైతులకు జనించెను. రైతులు చేయునదిలేక యీ జరిగిన వృత్తాంతము ఎస్టేటు రైతు సంఘాధ్యక్షుడు శ్రీ జి. వి. రమణమూర్తి గారితో చెప్పుకొని ఒక పిటీషనుయిచ్చిరి. దానిపై అతడు విచారించిన పిమ్మట పరిస్థితులు విషమించుటను భయముచే స్థానిక ఉద్యోగులకు, మదరాసు ప్రభుత్వమునకు తంతివార్తల నంపెను. 9 తేదీ సాయంత్రము సుమారు 5, 6 గంటలమధ్య డిప్యూటి పోలీసు సూపరింటెండెంటుగారు, యిన్‌చార్జి సర్కిలు యిన్‌స్పెక్టరుగారు మాత్రం వాశ్లైరు గ్రామమునకు వచ్చిరి. పొలములలోయున్న గ్రామ పెద్దలు యీవార్త తెలిసినవెంటనే వచ్చి వీరలను కలుసుకొని జరిగిన యదార్థము చెప్పుకొనిరి. కాగా, 11 తేదీ ఉదయం 11 గం॥లకు నవగాం బంగళాలకు రావలసినదని వాశ్లైరు గ్రామ ముఖ్య రైతులకు స్థానిక కానిస్టేబిలుచే వర్తమానము చేసి, యీవిషయము రైతులు, రైతుసంఘాధ్యక్షుడు శ్రీ జి. రమణమూర్తి, జిల్లా రైతుసంఘ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ పి. సుందరరామయ్య, నరసింహామూర్తి గారలు 11-6-40 తేదీ ఉదయం 11 గంటలకు పూర్వమే నవగాం బంగాళాకు వచ్చియుండిరి.

రెండవపార్టి (ఎస్టేటు ఉద్యోగుల) కొరకు దాదాపు 3 గం॥ల వరకు వేచియుండిరి. ఇంతలో యిన్‌చార్జి సర్కిల్ ఇనస్పెక్టరుగారువచ్చి ఎస్టేటువారు రానందున విచారణ చేయననియు, వేరొకదినాన మరల నిర్ణయించి తెలియజేయుదుమనియు చెప్పిరి. ఉదయంనుండి భోజనాలులేక మాడుచున్న వీరు బ్రతుకు జీవుడాయని వెనుకకు తిరిగిరి.

ఈ విచారణకు నిర్ణయించిన స్థలము వాశ్లైరు గ్రామమునకు దాదాపు 50 మైళ్లు. ఇంతదూరం రైతులు ఖర్చులు పెట్టుకొనిపోయి వృధాగా తిరిగి వచ్చుట చాలాకష్టమని గుర్తించాలి. ఇట్టుల గ్రామాలలోని రైతులను దూరముగ పిలిపించి నప్పుడు పరిష్కారము చేయకుండా వాయిదాలు వేయుట రైతులకు బహువ్యయ ప్రయాసములు కలుగచేయును. ప్రభుత్వ ఉద్యోగులు యీవిషయంకూడా కాస్త గమనించి వ్యవహరిస్తే రైతులకు యుపకారం చేసినవారగుదురని మా నమ్మకం.

(ఒకవిలేఖరి)

## మాల్టాపై విమానదాడి.

మాల్టా ద్వీపముపై దాడిసల్పుటకైవచ్చిన ఒక ఇటాలియన్ విమానము బ్రిటిషువారికి పట్టుబడినదనియు అందులోనుండిన ఏడుగురిలో ఇద్దరు మాత్రము జీవముతో మిగిలిరని జూన్ 23 తే॥ లండనువార్త తెల్పుచున్నది.

## విద్యావనం.

విద్యావనము జూన్ 15 వ తేదీన తెరువబడినది. 19 వ తేదీనుండి పాఠ్యక్రమము జరుగుచున్నది. గత సంవత్సరపు విద్యార్థులేగాక నూతన విద్యార్థులుకూడ యెక్కువమందివచ్చి చేరుచున్నారు. ఈసంవత్సరము జూలై 15 వ తేదీవరకే నూతనముగా చేరదలచుకున్న విద్యార్థులను చేర్చుకొందుము. కావున నూతన విద్యార్థులు తొందరపడవలెనని హెచ్చరించుచున్నాము.

గతసంవత్సరము విద్యావనములో 6 నెలలుండి వ్యాయామవిద్యను గరిపినట్టియు, అఖిలభారత లాఠీ పోటీపందెములలో ఛాంపియన్ అయినట్టియు, శ్రీ వాసుదేవపవార్ గారు తిరిగివచ్చుటకు వచ్చుచున్నారు. వారువచ్చుట నేయుండి వ్యాయామ విద్యను గరపుదురు.

మామూలు విద్యతోపాటు, చిత్రకళ, సంగీతము, నేత్తుపని, వడ్రంగము మొదలగునవి నేర్పబడుచున్నవి. శ్రీ కామేశ్వరరావుగారు లేనిలోపములేకుండ విద్యావనము సక్రమముగా జరుగుచున్నది.

తే॥ వెంకటసుబ్బయ్య,
ప్రచురణాధికారి.

## బ్రహ్మదేవము

నెల్లూరు తాలూకా బ్రహ్మదేవము బోర్డు మిశ్రమోన్నత పాఠశాల విద్యార్థిసంఘ ప్రథమ వార్షికోత్సవసభ 14-6-40 తేదీ సాయంకాలము ఘం 3 ల నుండి జరుపబడెను. నెల్లూరు జిల్లా బోర్డు సభ్యులగు శ్రీ మువ్వూరు వీరరాఘవరెడ్డి గారు సభాధ్యక్షత వహించిరి. విద్యార్థి సంఘము వారు శ్రీవారికి సన్మానపత్రమును సమర్పించిరి. గ్రామ విద్యార్థిపోషక సంఘసభ్యులును, పంచాయతీబోర్డు సంఘమువారును, యితరులును సభ నలంకరించిరి. అల్పాహార విందొసగిన పిమ్మట ఛాయాపటము తీయబడెను. పిమ్మట విద్యార్థి విద్యార్థినులు నాటక రంగములను కొన్నింటిని ప్రదర్శించిరి. సభానంతరమున విద్యార్థి సంఘము వారి తరపున సదరు పాఠశాల ప్రధానోపాధ్యాయులవారు సభాధ్యక్షులకును, సభకు దయచేసిన యితరులకును తమ కృతజ్ఞతను వెల్లడించిరి.

వి. వెంకటాచలం,
విద్యార్థిసంఘ ఉపాధ్యక్షుడు.


## కోవూరుతాలూకా కాంగ్రెసు సంఘము.

1940 వ సంవత్సరం, జూలై నెల తే 1 ది సోమవారం ఉదయం 12 గం॥కు కోవూరు తాలూకా కాంగ్రెసుసంఘ కార్యనిర్వాహక వర్గ సమావేశము కొడవలూరు రైల్వేస్టేషనువద్ద సత్రములో జరుపబడును. కాన, సభ్యులెల్లరు తప్పక విచ్చేయ కోరెదను.

### చర్చనీయాంశములు.

1. కార్యనిర్వాహక వర్గము సత్యాగ్రహ కమిటీగా మారుట. 2. సత్యాగ్రహ క్యాంపులు. 3. జిల్లా రాజకీయ మహాసభ జరుగుటనుగూర్చి. 4. ప్రాథమిక సభ్యులను చేర్పించుట 5. కార్యదర్శి తెచ్చు యితరవిషయములు.

కోరాబత్తిన చిన్నయ్య,
కార్యదర్శి.


PARALYSIS CURE
పక్షవాతమునకు


బొమ్మకేశవులు పక్షవాతస్పెషలిస్టు
సంతపేట నెల్లూరు

నకలుమందులను చూచి
మోసపోకుడు.
40 సంవత్సరములుగా ప్రఖ్యాతి
జెందిన దివ్యామృతము


అమృతాంజనము



తామరమందు
సకలవిధములైన చర్మ
వ్యాధులను రెండేపూతలతో
నిర్మూలము చేయును


డోంగ్రేగారి
బాలామృతము
బలహీనమైన బిడ్డలకు
పుష్టియున్ను బలమున్ను
ఆరోగ్యము నిచ్చును.

రామకృష్ణ ఖాదీభాండారం
★
ట్రంకురోడ్డు—
నెల్లూరు.
★
మావద్ద అన్నిరకాల శుద్ధఖద్దరు దొరుకును. సన్నము, జరీపేటు, రాజుపాళెం, పొందూరు కనుపూరు, ముస్సుగు అన్నిరకాలేకాదు ఆర్డరిస్తే కోరినమాదిరి నేయించి కూడా యిస్తాం
రాయవరపు జగన్నాధం,
ప్రొప్రయిటరు.

## కాంగ్రెసు వర్కింగుకమిటీ

ఇటీవల వార్ధాలో సమావేశమైన కాంగ్రెసు వర్కింగుకమిటీసభ ముగిసినపిదప, కమిటీవారొక బహిరంగ ప్రకటన చేసినారు.

### ప్రపంచపు స్థితి.

ప్రపంచంలో ఆయుధ సన్నాహంవల్ల శాంతి చేకూరదని స్పష్టంగా వెల్లడిఅయినది. అన్ని దేశముల ప్రజలకు స్వాతంత్ర్యం కలిగి, అహింసా తత్వ ప్రకారం నడుమనుంచేతప్ప, ప్రపంచ శాంతికి వేరుమార్గం లేదు.

### మన కర్తవ్యం.

మహాత్మాగాంధిగారి అహింసా సూత్రమే లోకముక్తికి శరణ్యము. ఆ సూత్రప్రకారం, గాంధిగారు చెప్పినట్లు, తు, చ, తప్పకచేస్తే, కోరతగినకోటకు ఏ విధమైన సైనికశక్తి సంఘటన పనికిరాదు. కాని ఇప్పట్లో లోకము, మనదేశము వుండే పరిస్థితుల్లో అంతవరకు మనం పోలేమని మా విశ్వాసము. కనుక దేశ రక్షణ కొఱకై వాలంటీరు దళములను తయారుచేయవలెను. పల్లెప్రాంతములందు ఇతర సంస్థలతో కలసికూడ ఈదళములను కాంగ్రెసువారు ఏర్పాటు చేయవచ్చును.

ప్రభుత్వమువారు ఏర్పరచిన సివిలు సైనిక దళములు యుద్ధ ప్రయత్నమునకే ముఖ్యంగా తోడ్పడుచున్నవి గనుక, కాంగ్రెసువారికి ఆసివిలు దళములతో ఎటువంటి సంబంధమును వుండకూడదు.

### కాంగ్రెసు కమిటీలు.

దేశంలో పరిస్థితి రానురాను క్లిష్టమవుతున్నది. ఇటువంటి సమయంలో రాష్ట్రకాంగ్రెసు కమిటీలు హుషారుగా పనిచేయవలెను. కాంగ్రెసు సభ్యులను సంఖ్యకోసం హెచ్చించరాదు. శ్రద్ధగా పనిచేయ సంకల్పించినవారినే కాంగ్రెసు సభ్యులుగా చేర్పించవలెను.

ఇది ఆ ప్రకటనయొక్క సారాంశం.

---

## గాంధీజీ నాయకత్వం పోలేదు.

---

వార్ధా తీర్మానం గాంధీజీ నాయకత్వం విషయంలో అపోహలకు కారణమైనది.

మౌలానా ఆజాదుగారు అట్టి అపోహలు నిరాధారమైనవని పత్రికా విలేఖరులకు తెలిపినారు. అవసరమైన సమయములందు ఆయనగారి సలహా స్వీకరించబడుననియూ, పోరాటం వచ్చిననాడు వారే రథసారథ్యము చేయుదురనియూ ఆజాదుగారు ప్రకటించినారు.

★★★★★★★★★★★★★★★★★★★★★

## గాంధీగారికి మళ్లీ పిలుపు.

### వైస్రాయిగారి ఆహ్వానం.

వైస్రాయిగారు నిష్పక్షపాతి. జిన్నాగారిని సంప్రతింపుకొరకు ఆహ్వానంచేసి, గాంధీగారిని కూడ పిలువనంపినారు.

జాతీయ ప్రభుత్వమును కేంద్రంలో ఏర్పరచే విషయమును గురించి వైస్రాయిగారు ముచ్చటించెదరని సిమ్లాలో వదంతులున్నవట.

★★★★★★★★★★★★★★★★★★★★★

## వార్ధా తీర్మానం

### నెహ్రూ పండితుని వ్యాఖ్య.



"కాంగ్రెసు కార్యసంఘము వారు దేశము దరి పరిస్థితులను గమనించి, కార్యక్రమములు గావడానికి ప్రజలను సిద్ధంగా వుండమని హెచ్చరించినారు.

"విదేశీయ అధికార్లుచేసే ప్రకటనలయందు కమిటీవారికి విశ్వాసములేదు. అదేవిధంగా ప్రజలుకూడ కాంగ్రెసు ధోరణిననుసరించి పరిస్థితులను అర్థంచేసుకొని సమయమాసన్నమైనపుడు కాంగ్రెసు పిలుపును ఆదరింతురుగాక!

"ఈదేశంలో కాంగ్రెసు ఒక్కటే ఎట్టిపరిస్థితిలోనైనా దేశాన్ని కంట్రోలు చేయగలసంస్థ. వేరొక సంస్థకు సాధ్యముగాదు

"ఇండియా మంత్రి లేక వైస్రాయి ప్రకటనలపై ఆధారపడి, వ్యవహారం సాగిపోవడంలేదు. అందరి కంట్రోలుకు మించిపోయే పరిస్థితులు సంభవించినందువల్ల, క్రొత్త క్రొత్త సమస్యలు పైకి వస్తున్నవి. ఇవన్నీ మనస్సునందుంచుకొని, మన స్వాతంత్ర్యసంస్థాపనము చేరుటకు ప్రయత్నించవలెను".

---

## స్త్రీ సత్యాగ్రహ దళములు.

---

శ్రీమతి సుచేతా కృపాలనీగారి కార్యదర్శిత్వమున అఖిలభారత కాంగ్రెసు కమిటీవారు స్త్రీలశాఖను ఏర్పరచినారు.

స్త్రీ సత్యాగ్రహ శిబిరములను ఏర్పాటుచేయుటకై సుచేతాకృపలానిగారు ప్రయత్నిస్తున్నారు. ప్రారంభంలో బీహారు రాష్ట్రంలో శిబిర స్థాపన జరుగును.

---

## షియా - సున్నీ కొట్లాట

---

లక్నోనగరంలో పాటుకుగంజి ప్రాంతంలో జూను 28 వ తేదీన సున్నీలు కొందరు ఒకచిన్న వూరేగింపులో మాధేసహాబా యనుగీతమును పాడుచుండగా, ప్రక్కనున్న షియాల్లు దానిని వినుటకు ఇష్టపడక ఆపాట పాడకూడదని అభ్యంతరపెట్టిరి. పైగావారు 'తబర్రా' యను గీతమును పోటీగా పాడ మొదలిడిరి.

ఇంతలో గుంపుచేరినది. రాళ్లు విసరుకొనుటతో ప్రారంభమై, కొట్లాటలోకి వ్యవహారం దిగినది. ఇంతలో పోలీసువారువచ్చి రెండు పక్షములనుండి కొందరిని అరెస్టు చేసినారు. గుంపును చెదర గొట్టినారు.

కొంతసేపైన తర్వాత దుకాణంలో కూర్చొనివున్న సున్నీ మహమ్మదీయుడొకనిని పలువురు షియాలుకలసి మీదపడి కొట్టినారు. ఇంతలో పోలీసువారువచ్చి, సద్దుచేసినారు. ఆప్రాంతంలో యింకను పోలీసు కావలా యున్నదట.

---


మరువకుడు!



మహావేగంతో వస్తోంది!!

# చూడామణి

అసమాన సామాజికచిత్రం

డైరెక్టరు: రాజాశాండో

స్టూడియో: ప్రాగ్జ్యోతి

కవులు: బలిజేపల్లి - సదాశివబ్రహ్మం

సంగీతం: ఎస్. వి. వెంకట్రామన్

మీ అభిమాన తారలు:
సి. యస్. ఆర్. - కళ్యాణి - పులిపాటి -
జోకర్ రాముడు - సుందరమ్మ
తదితరులు—

వివరాలకు: శ్రీ జానకీ పిక్చర్సు,

19 కెతడ్రల్ రోడ్డు, మద్రాసు.

